తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
15 మార్చి 2024
పేజీలు : 08




## అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలలో
# మౌలిక వసతుల కల్పన



- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- యూడీఐఎస్ఈ - 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (జనంసాక్షి)
అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మేడ్చల్%--% మల్కాజిగిరి జిల్లా నుంచి కలెక్టర్ గౌతమ్ అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఎస్ శాంతికుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారని తెలిపారు. గ్రామంలో రెండు మూడు మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు మెంబర్, కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని ఈ సందర్భంగా సీఎస్ జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫారాలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫారాలు కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్తు సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10వ తేదీ వరకు కల్పించాల్సిందిగా శాంతికుమారి స్పష్టం చేశారు. యూడీఐఎస్ఈ%--% 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి సంబంధిత జిల్లాల కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్యలకు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్యకు, జిల్లా కలెక్టర్‌లకు సమర్పించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద రూ. 25 వేలు వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చుని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డీఎంఎఫ్‌టీ, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి తెలిపారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎంబీ బుక్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో అవసరమైన వివరాలను, సదుపాయాలను క్షేత్రస్థాయిలో తెలుసుకొంటామని వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. అనంతరం జిల్లా అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయ కుమారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మోహన్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకమైన స్థాయిలో పెరుగుతున్న
# నిద్ర రుగ్మతలు

- 30 శాతంపైగా భారతీయ పిల్లల్లో అస్థిరమైన నిద్ర
- నిద్రలేమితో బాధ పడుతున్న 28 శాతం మంది పిల్లలు

**ఖైరతాబాద్, మార్చి 14 (జనంసాక్షి) :**
ఆధునిక ప్రపంచంలో అనేక కారణాల చేత పిల్లల్లో నిద్రలేమి అనేది వాస్తవంగా మారుతుందని అంకుర హాస్పిట ల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ జక్కా అన్నారు. 'భారతీయ పిల్లలలో నిద్ర రుగ్మత ల' వాస్తవికతను అధ్యయనం చేయడానికి భారత దేశంలోని 10 ఆసుపత్రులలో మల్టీసెంటర్ అధ్య యనం నిర్వహించబడింది. భారతదేశంలోని 1-18 సంవత్సరాల వయస్సు గల పిల్లల నిద్ర విధానాల ను అర్థం చేసుకోవడానికి, అనారోగ్యాలు, ఇమ్యు నైజేషన్ కోసం మైనర్లు ఆసుపత్రులను సందర్శించ డంను ఈ అధ్యయనం కోసం పరిగణలోకి తీసుకో వటం జరిగింది. ఇది ముఖ్యమైన వైద్య పరిస్థితు లు లేదా నిద్రను ప్రభావితం చేసే మందులు తీసు కుంటున్న పిల్లలను మినహాయించింది. ఈ అధ్య యనం 31.2శాతం మంది పిల్లలు వారాంతపు రోజులు, వారాంతాల్లో సరిగా నిద్ర పోవటం లేదని చూపించింది, అయితే 28 శాతం మందికి తగినం త నిద్ర లేదు. అధ్యయనం మొత్తం 2235 మంది పిల్లలను పరిశీలించింది. ఇందులో 53 శాతం పురుషులు, 47 శాతం స్త్రీలు ఉన్నారు. ప్రాథమిక నిద్ర స్క్రీనింగ్ ప్రశ్నాపత్రాన్ని ఉపయోగించి తల్లిదండ్రులతో వివరణాత్మక ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. తమ పిల్లలలో నిద్ర సమస్యలను నివేదించే తల్లిదండ్రులు గురించి చెర్విన్ మరియు ఇతరులు అభివృద్ధి చేసిన పీడియాట్రిక్ స్లీప్ ప్రశ్నాపత్రాన్ని ఉపయోగించి మరింత అంచనా వేశారు. సర్వే చేసిన తల్లిదండ్రులలో 30.1 శాతం మంది నిద్ర సమస్యలు నివేదించారు. ఈ అధ్యయనాన్ని నిర్వహించిన డాక్టర్ శ్రీనివాస్ జక్కా వెల్లడించే దాని ప్రకారం 'భారతీయ పిల్లలలో నిద్ర రుగ్మతలు అనేది ఒక వాస్తవం మరియు మన ప్రస్తుత జీవనశైలికి ఒక సవాలు. ఈ అధ్యయనం భారతీయ పిల్లలలో నిద్ర సమస్యల ప్రాబల్యాన్ని నొక్కి చెబుతుంది. అధిక సంఖ్యలో పిల్లలు నిద్ర లేమిని ఎదుర్కొంటోన్నారు. పిల్లల నిద్ర విధానాలను అర్థం చేసుకోవడం వారి శారీరక ఆరోగ్యం, మానసిక తీక్షణత, అభ్యాస సామర్థ్యాలు మరియు ప్రవర్తనకు ప్రాథమికమైనది. ఈ అధ్యయనం యొక్క ఫలితాలు పిల్లల నిద్ర సమస్యలు, పరిశుభ్రతకు సంబంధించి తల్లిదండ్రుల విద్య యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తాయి. నిద్ర సమస్యలను పరిష్కరించడానికి ముందస్తు జోక్యం పిల్లల మొత్తం ఆరోగ్యం, అభివృద్ధిని సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అన్నారు.



## బోధించే సత్త ఉన్న ప్రభుత్వ కళాశాలలో చేరండి

### ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్ల ముందు కరపత్రాలు పంచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు




**చేవెళ్ల,మార్చి 15 (జనంసాక్షి)** ప్రభుత్వ కళాశాలలో మెరుగైన వసతులున్నాయి. మా అధ్యాపకుల మస్తిష్కంలో అపారమైన విద్యనీగూడమై ఉంది. రండి...ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి...ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించండి అంటూ...చేవెళ్ల మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల ప్రాంగణంలో చేవెళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బంధువులకు కరపత్రాలు పంచారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలనివిద్యార్థులను ఆహ్వానించారు. కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఉచితంగా దోస్త్ ఆన్లైన్ ద్వారా అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కరపత్రాల వితరణ కార్యక్రమంలో అధ్యాపకులు అనురాధ, రూప్నా, రవీంద్రన్, వైష్ణవి, జ్యోతి, షేక్ మహమూద్, రవీందర్, సతీష్ బాబు, వెంకటలక్ష్మి, శకుంతల, స్వర్ణలత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరూ గాంజా విక్రేతల అరెస్ట్
### 70 వేల సొత్తు స్వాధీనం...

**శేరిలింగంపల్లి, మార్చి 14 (జనంసాక్షి) :**
ఇద్దరు గంజాయి విక్రేతలను మాదాపూర్ జోన్ ఎస్ ఓ టి విభాగం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ జోన్ ఎస్ ఓ టి విభాగం డిసిపి డి శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... గణపతి సంతాన్, శాఖమూరి తేజస్ శేరిలింగంపల్లిలో నివాసము ఉంటూ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన జతిలాల్ వద్దనుండి పెద్ద మొత్తంలో గాంజాను తరలించి శేరిలింగంపల్లి పరిధి మియాపూర్ చౌరస్తా, ఆల్విన్ కాలనీ చౌరస్తా తదితర ప్రాంతాలలో అవసరమైన వారికి చిన్న చిన్న పాకెట్ల రూపంలో విక్రయిస్తూ గంజాయిని విస్తరిస్తున్న కీలక పాత్రధారులుగా ఎస్ఓటి పోలీసులు పరిగణించడం జరిగింది.

ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఆల్వేల్ కాలేజ్ చౌరస్తాలో నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించగా తీగలాగితే డొంకంతా కదిలినట్టు తమ నేర గుట్టును మొత్తం విప్పారని డిసిపి వివరించారు. ఇతరులకు గంజాయిని విక్రయిస్తున్న సమయంలో వారిని ప్రత్యక్షంగా పట్టుకోవడం జరిగిందని వారి వద్దనుండి 127 చిన్న ప్యాకెట్లను, 2 కిలోల ఎండు గంజాయిని, 14 వందల రూపాయల నగదు, 2 మొబైల్ ఫోన్లు, ఒక వేయింగ్ మిషన్ తదితర 70 వేల సొత్తును మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు, మియాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టిన అనంతరం నిందితులిద్దరిని రిమాండ్కు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు డిసిపి తెలిపారు.

# పరీక్షల సమయంలో పిల్లలు ఆందోళన చెందవద్దు





## పదవ తరగతి పిల్లలకు హాల్ టికెట్లు పంపిణీ చేసిన మేయర్ జక్క

మేడిపల్లి జనం సాక్షి: పరీక్షల సమయంలో పిల్లలు ఎవ్వరూ ఆందోళన చెందకుండా పట్టుదలతో పట్టుపట్టి చదివితే ఖచ్చితంగా ఫలితాలు వస్తాయని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం నాడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులుకు హాల్ టికెట్ పంపిణీ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ...విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. ఈ ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థికి మంచి మార్కులు సాధించడంతో పాటు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటుగా క్రమశిక్షణతో మెలగాలి, మీ తల్లిదండ్రులు కన్న కలలు నెరవేర్చాలన్నారు. పేద,మధ్యతరగతి విద్యార్థుల ఉజ్వల భవిషత్తుకోసం మా వంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్దంగా ఉన్నామన్నారు.కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు, మరియు విద్యావాలంటీర్లకు గౌరవ వేతనం అందజేసారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, మధుసూదన్ రెడ్డి,ఏంపల్ల ఆనంత రెడ్డి,నాయకులు బండారి రవీందర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అల్వాల్, మార్చి 14 (జనంసాక్షి) :** వెంకటాపురం డివిజన్ బండమీది బస్తి సుభాష్ నగర్ మెయిన్ రోడ్డు లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు 15 లక్షలతో నూతన సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్వాల్ పట్టణ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కృష్ణ గౌడ్, డివిజన్ ఇంచార్జ్ టీవీ భాస్కర్, మాజీ కౌన్సిలర్ శ్యాంసుందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శివకుమార్,రఘునాథ్, శివ, శేఖర్, వెంకట్ రావు. సాయికుమార్, దశరథ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు శ్రీ శ్రీ భ్రమరాంబ సాహిత్య

# మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం



**వికారాబాద్ రూరల్ మార్చ్ 14 జనం సాక్షి** వికారాబాద్ జిల్లాలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ శ్రీ భ్రమరాంబ సాహిత్య మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం గురువారం నుంచి శుక్ర శనివారాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు శుక్రవారం అగ్నిగుండం పార్వతి దేవి జననం రుద్రాభిషేకం అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వర్గాలు తెలిపారు అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం రథోత్సవం కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు దుర్గం చెరువు శ్రీ శ్రీ భ్రమరాంబ సాహిత్య మల్లికార్జున స్వామి జాతరోత్సవానికి ముఖ్య అతిథి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నట్లు వారు తెలిపారు ఈ జాతర మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెళ్లాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# మెపా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొట్లపల్లి సంజీవన్ కుమార్ ఏకగ్రీవ ఎంపిక



**మొయినాబాద్, మార్చి 14(జనం సాక్షి):** ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మెపా MEPA) BCCE భవన్( కోఠీ) హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సామవేశములో తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రధన కార్యదర్శిగా రావులపల్లి గ్రామం,పరిగి మండలం,వికారాబాద్ జిల్లాకు చెందిన బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు. బొయిని జగన్ మోహన్ ముదిరాజ్ లు తెలిపారు. ఈ సమావేశం లో జరిగిన రాష్ట్ర కార్యవర్గం సంజీవన్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంజీవన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి అభ్యున్నతికి, ముదిరాజ్ విద్యార్థుల ఉన్నతికి సహాయ సహకారాలు అందిస్తున్న మెపా కార్యక్రమాలు, తాను జాతికి సేవచేయాలనే తపనతో ఈ బాధ్యతలు తీసుకున్నానని, తనను ఎన్నిక చేసిన, రాష్ట్ర అధ్యక్షులు ,గౌరవ అధ్యక్షులు రాష్ట్ర, జిల్లా,మండల కమిటీ సభ్యులకు,వికారాబాద్ జిల్లా ముదిరాజ్ ఎంప్లాయీస్ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని అన్నారు.

అనంతరం మెపా రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,జగన్ మోహన్ ముదిరాజ్లు ,మాట్లాడుతూ విద్య, ఉపాధి, ఉద్యోగ, సాధికారత కోసం మెపా పనిచేస్తుందని అన్నారు.మన జనాభా ఎంతో అంత శాతం చట్టసభల్లో సీట్లు దక్కేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.రిజర్వేషన్ పంపిణీ సరిగా లేదని, ముదిరాజ్లకు బీసీ-డీ గ్రూపుతో చాలా అన్యాయం జరుగుతోందని, జనాభా ప్రాతిపదికన వెంటనే ముదిరాజ్లను బీసీ ఏ లో చేర్చి సామాజిక న్యాయం పాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వృత్తితో పాటు అక్షరాస్యతలో కూడా ముదిరాజ్లు ముందంజలో ఉండాలని మెపా అందుకు కృషి చేస్తుందని అన్నారు

# మహిళలు చదువుకున్నప్పుడే సొసైటీ బాగుంటుంది



**అల్వాల్, మార్చి 14 (జనంసాక్షి)** రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్లు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ అధికారి మదన్మోహన్ సి ఓ ప్రవీణ్ స్వరూప బ్యాంకు మేనేజర్ రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది పెద్ద ఎత్తున జరుపుకోవాలని ఒకేరోజు కాకుండా గౌరవార్థం నెల రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు చదువుకున్నపుడు ఇల్లు సొసైటీ బాగుపడుతుందన్నారు. ప్రభుత్వం తరఫున మహిళలకు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి విశ్వకర్మ యోజన కింద సహాయ సహకారాలు చేపడుతున్నామని ఒక లక్ష వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని మహిళలందరూ కోటీశ్వరులను చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో నగేష్, నిమ్మ సునీత, మాధవి, భాగ్య, రత్న, ఉమా, పల్లవి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే సుప్రీం: మహేశ్వరం

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్



**మహేశ్వరం, మార్చి 14 (జనంసాక్షి) :** స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ఇచ్చిన హామీలను, పథకాలను వెంటనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాడు మహేశ్వరం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గత పాలనలో అవినీతి విచ్చలవిడిగా జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అందు బాటులో ఉండే ముఖ్యమంత్రి, అధికారులు, కార్యకర్తలు ఉన్నారని కేఎల్ఆర్ తెలిపారు. గ్రామాల్లో సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలు తీర్చాలని కోరారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసేలా ప్రతీ ఒక్కరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. అనంతరం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే బాధ్యత నాదీ అని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం మండలం నాయకులు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్లో చేరారు.

## తెలంగాణకు ప్రధాని మోదీ రాక

**హైదరాబాద్:** హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ లోక్సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించను న్నారు. రేపో మాపో ఎన్నికల్ షెడ్యూల్ విడుదల కానుందన్న సంకేతాల నేపథ్యంలో.. మల్కాజ్ గిరిలో శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించనున్నారు.

# ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు

## నిమ్స్ లో అవగాహన ర్యాలీ

**ఖైరతాబాద్, మార్చ్ 14 (జనం సాక్షి) :** ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవం సందర్భంగా అందరికీ కిడ్నీ వైద్యం అన్న నేపథ్యంతో నిమ్స్ లో అవగాహ న ర్యాలీ, సదస్సు, కిడ్నీ రోగుల స్పందన, వైద్యుల కు క్విజ్ ప్రోగ్రాంలతో వేడుకగా నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ సంచాలకులు, ఉప కులపతి డా. నగరి బీరప్ప పా ల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగి న సదస్సులో ఆయన ప్రసంగిస్తూ కిడ్నీ జబ్బులు వయసుతో నిమిత్తం లేకుండా వ్యాపించడం జరు గుతుందని, చికిత్స కన్న నివారణ ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. శరీరంలో చక్కెర స్థాయిలు కం ట్రోల్ లో ఉంచుకోవటం, సరియైన మోతాదులో వ్యాయామం చేయడం, రక్త పోటును అదుపులో ఉంచుకోవడం, దానికి సంబంధించి మాత్రలు రె గ్యులర్ గా వాడడం, ఇష్టానుసారంగా ఆస్ప్రిన్, బ్రూఫిన్ లాంటి నొప్పి నివారణ మందులు విచ్చల విడిగా వాడకపోవడం, పొగ, మద్యం త్రాగక పోవ డం, నీరు సమృద్ధిగా త్రాగడం వల్ల కిడ్నీ జబ్బులు రాకుండా చూసుకోవచ్చని




తెలిపారు.రాష్ట్రంలో వందలాది డయాలిసిస్ కేంద్రాలు రోగుల సేవలో పని చేస్తున్నాయన్నారు. కేంద్రాల సంఖ్య పెంచ డంలో ఉన్న ఆనందం కన్న రోగులను తగ్గించడం లో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజీ ప్రొఫెసర్ డా.స్వర్ణలత, నిమ్స్ డీన్ డా.లిజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. నిమ్మ సత్య నారాయణ, నెఫ్రాలజీ ప్రొఫెసర్ గంగాధర్, భూషణ్ రాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారామెడికల్, ఫిజియో తెరపీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఒక సీసీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానం

## కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్, మార్చి14( జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ లోని కామల సంక్షేమ సంఘం సీసీ కెమెరాల పై ఏర్పాటు చేసినా సమీక్షా సమావేశం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి గారు మరియు వనస్థలిపురం సిఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ మహిళల, ప్రజల రక్షణకు దొంగతనాలు అరికట్టడానికి పట్టణాలలో, గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ఉపయోగపడతాయి తెలిపారు. వ్యక్తుల కదలికలను పరిశీలించడానికి ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. ఒక్కో సీ.సీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానం, సీసీ కెమెరాలు నిరంతరం నిఘాలో ఉండి 100 మంది సిబ్బంది చేసే పని ఒక్క సీసీ కెమెరా చేయగలుగుతుందని అన్నారు. కమల నగర్ లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గతం లో ఎంపీ నిధుల నుంచి నిధులు మంజూరైనాయని కాలనీ లో పూర్తి స్థాయి లో సీసీ కెమెరా ల ఏర్పాటు కోసం మరికొన్నీ నిధులు అవసరం అని దానికి కాలనీ వాసుల సహాయ సహకారాలు కూడా అవసరం అని వారు తెలిపారు, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం తనవంతు సహాయ సహకారాలు కూడా ఉంటై అని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్సై ఏడుకొండలు ,కాలనీ అధ్యక్షులు టీవీ రావు, మాజీ అధ్యక్షులు రాజ్ కిరణ్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సుభా రావు, కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గోడౌన్ ను తొలగించాలి :ఓబీసీ చైర్మన్ లక్ష్మి నారాయణ



**శామీర్ పేట్ (జనం సాక్షి) :** దేవదాయ భూములో అక్రమంగా నిర్మిస్తున్న గోడౌన్ పై చర్యలు తీసుకోవాలని తుంకుంట కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ చైర్మన్ లక్ష్మి నారాయణ అన్నారు. గురువారం తూముకుంట మున్సిపాలిటీలో కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని, దేవరయంజాల్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో మున్సి పాలిటీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా నిర్మించుచున్న గోదామును తొలగించాలని కోరారు. తూముకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయంజాల్ గ్రామంలోని ప్రకృతి రిసోర్ట్ ప్రక్కన సర్వే నంబర్ 63 గల ప్రభుత్వ భూమి లో మున్సిపల్ నుండి గాని మరి ఏ ఇతర ప్రభుత్వ కార్యా లయం నుండి గాని ఎలాంటి అనుమతులు తీసు కోకుండా అక్రమంగా అతి పెద్ద గోదాము నిర్మించుచున్నారని, దీనివల్ల తూముకుంట మున్సిపాలిటీకు మరియు అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చాలా నష్టం చేకూరుతుంద న్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ఈ యొక్క ప్రభుత్వ భూమిని కాపాడా లని కోరారు .ఈ యొక్క అక్రమ నిర్మాణా లకు పాల్పడుతున్న వారి పైన చట్టపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# యోగాతో మానసిక ప్రశాంతత శారీరిక వికాసం... కొండాపురం వెంకటేష్



**యాచారం ,మార్చి 14 (జనం సాక్షి):** యోగాతో మానసిక ప్రశాంతత శారీరక దారోడియం పెంపుతుందని (యోగా మాస్టర్) ఆర్టీసీ ఉద్యోగి కొండాపురం వెంకటేశం పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని నందన పార్టీ బాలుర వసతి గృహంలో గత కొన్ని రోజులగా కొండాపురం వెంకటేశం విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. వెంకటేశు గతంలో ఆయన ఒక ప్రమాదవశాత్తు కాలికి గాయమై ఇబ్బందుల గురికాగా ఎంతో ప్రమాదం నుండి గాయని యోగా ద్వారా సహజంగా మళ్ళీ అదే స్థితికి తీసుకురాగలిగారని అదే సంకల్పంతో యోగాతో తోటి వారికి మేలు చేయాలని సంకల్పంతో ఉచితంగా ఆ ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగాతో దూరలవాట్లు చెడు వ్యసనాలను అరికట్టవచ్చని యోగా మానసిక ఏకాగ్రతను కల్పిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యోగ అనేది చిన్నారులకే కాకుండా అందరికీ అవసరమని యోగాసనతో ఎన్నో లాభాలు చేగురుతాయని గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆయన కోరారు. మానసిక శారీరక రోగాలని అరికట్ట వచ్చని ఈ సందర్భంగా ఆయన గత కొంతకాలంగా అనుభవించిన తీరు ఎంతోమందికి అందించిన శిక్షణ గురించి వివరించారు

# నకిలీ విత్తనాలతో వరి ధాన్యం పంట నష్టం

## పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు

**యాచారం, మార్చి 14 (జనం సాక్షి) :** అరగలం కష్టపడి పండించిన రైతులకు అన్ని కోణాల్లో నష్టమే కొనసాగుతుంది. యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు వరి సాగుపై ఎక్కువ మక్కువ చూపుతూ సాగు చేశారు. వివిధ రకాల నాణ్యమైన వంగడాలను కోరుతూ వరి విత్తనాలను వివిధ రకాల ఫెర్టిలైజర్ షాపు నుండి కొనుగోలు చేసి ఎంతో కష్టపడి వరి నారు కోసం సాగు చేయగా మొలకేతే దశలోనే సరిగా రాక నష్టం జరిగింది. నాశిరకం విత్తనం మొలకెత్తకపోవడం చలి తీవ్రత తెగులుకు తట్టుకోలేక వేసిన దాంట్లో సగభాగమే మొలకెత్తి నారొచ్చింది. కొద్దిగా వచ్చిన వరి నారును ఎంతో శ్రమించి రైతులు నాటును పెట్టగా పూర్తిగా తెగుళ్లకు గురై వరి పంట పూర్తిగా నశిస్తున్న తరుణంలో మళ్లీ రైతులు ఫెర్టిలైజర్ షాపు చుట్టు తిరిగి మందులు తీసుకొచ్చి పిచికారి చేయగా అందులో సగభాగమే రైతులకు పంట పండే అవకాశం ఏర్పడింది. గతంలో రైతాంగం రైతులు ఒకసారి సామాన్యమైన తన పండించిన వరి ధాన్యాన్ని విత్తనాలుగా ఉపయోగించి మెరుగైన పంటలు పండించేవారు నేడు పూర్తిగా ఫెర్టిలైజర్స్ షాప్ పైనే ఆధారపడి నాణ్యమైన విత్తనాలకు కొనుగోలు చేసేందుకు కృషి చేయగా ఫెర్టిలైజర్ షాప్ విత్తనాలు అధిక ధరలకు విక్రయించగా నారులో మొలకువ లేకపోవడం సాధారణ తెగులు గురయ్యే పూర్తిగా నశించిపోతున్నాయి. వరి చేను ఫర్టిలైజర్ షాపు వాడు క్రిమి సంహారక మందుల వాడితో కుమ్మక్కై మందులు కొడితేనే పంటలు పండే విధంగా విత్తనాలు పంపిణీచేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యమైన విత్తనాల సరఫరా చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు భావిస్తున్నారు. ఫెర్టిలైజర్ షాప్ వాళ్లను తనిఖీ చేయకపోగా చూసి చూడనట్లుగా వివరిస్తున్నారాని రైతులు ఆరోపిస్తున్నారు. వేల రూపాయల వేచించి నారు పోయేగా పంట రాకపోవడంతో తీవ్ర నష్టపోయిన రైతులను ఆదుకునేదేరని వారి పై చర్యలు తీసుకోనేదె లాని నష్టపోయిన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలకు ఎంత ఖరీదైన సరే చెల్లించేందుకు రైతులు ముందున్న ఫెర్టిలైజర్ షాప్ వారు క్రిమిసంక మందుల వాడితో కుమ్మక్కయ్యే ఇలాంటి విత్తనాలు పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నకిలీ వరి ధాన్యం విత్తనాల వలన నష్టపోయిన రైతులను గుర్తించి సంబంధించిన విత్తనాల పంపిణీ వారిపై చర్యలు తీసుకోవాలని వివిధ రైతు సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు

# భార్యభర్తల మధ్య గొడవ... భార్య అదృశ్యం



**జవహర్ నగర్, మార్చి 14, జనంసాక్షి :** భార్యభర్తల మధ్య గొడవల కారణంగా భార్య అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్‌లో పాలపర్తి ఇస్రాయిల్ భార్య నయోమి, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తెతో కలిసి నివాసముంటున్నాడు. స్థానికంగా మేస్త్రీ పనులు చేసుకుంటు జీవనం సాగించేవాడు. భార్యభర్తల మధ్య తరుచు గొడవలు చోటుచేసుకుంటున్నాయి. కొద్ది రోజుల నుంచి భార్యా అతనితో గొడవపడి ఇంటి నుంచి వెళ్ళిపోతానని బెదిరించేదని పెద్దలతో మాట్లాడిన తర్వాత ఇంట్లోనే ఉండేలా ఒప్పించారు ఈ క్రమంలో ఈనెల 11న భార్యభర్తలు పనులు ముగించుకొని రాత్రి నిద్రకు ఉపక్రమించారు. ఇస్రాయెల్ మధ్యలో లేచి చూసేసరికి భార్య నయోమి(38) కనిపించలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కల్లుగీత సహకార సంఘం అధ్యక్షుడిగా

# పనగట్ల రామరాజ్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక





**కాప్రా, మార్చి 14 (జనంసాక్షి)** కుషాయిగూడ కల్లుగీత గీత సహకార సంఘం అధ్యక్షుడిగా పనగట్ల రామరాజ్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఎక్సైజ్ కో-ఆపరేటివ్ అధికారులు రాజవర్ధన్, నాగేశ్వరరావుల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహి ంచారు. కుషాయిగూడ కల్లుగీత సంగం సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పనగట్ల రామరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కాసుల సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడి గా బుడంపల్లి వెంకటేష్ గౌడ్, డైరెక్టర్లుగా పంజాల బాబు గౌడ్, లింగాల సత్యనారాయణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల పరిశీలకులు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు నూతన కమిటీ సభ్యులకు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను, కర్తవ్యాన్ని చిత్తశుద్ధి, నిజాయితీ, నిబద్ధతతో నిర్వర్తిస్తానని... గౌడ సామాజికవర్గ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాసుల రవీందర్ గౌడ్, సంకురి శ్రీనివాస్ గౌడ్, పులి ఆంజనేయులు గౌడ్, కూరెళ్లి అశోక్ గౌడ్, చిత్తుల నర్సింహా గౌడ్, పంజాల ముత్యాలు గౌడ్, సంకురి చైతన్య గౌడ్, సద్దల యాదయ్య గౌడ్, అంజయ్య గౌడ్, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్యపరమైన షెడ్డును తొలగించండి



**అల్వాల్, మార్చి 14 (జనంసాక్షి)** ఓల్డ్ అల్వాల్ చంద్రపురం కాలనీలో విరుద్ధంగా గృహవాసాల మధ్య నిర్మిస్తున్న వాణిజ్యపరమైన కారు మెకానిక్ షెడ్ కు అనుమతి ఇవ్వద్దని దానిని పూర్తిగా తొలగించాలని చంద్రపురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి కాలనీ సంక్షేమ సంఘం కు విరుద్ధంగా నిర్మిస్తున్న వాణిజ్యపరమైన షెడ్డు తొలగించాలని వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శశికాంత్, దేవేందర్ రావు, హనుమంతరావు, జగన్మోహన్, ఆదిత్య, ప్రవీణ్, శ్రీనివాస్, కాలిఫ్, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులు బిజెపిలో చేరాలని ఈటెల ఆహ్వానం



కాప్రా, మార్చి 14 (జనంసాక్షి) కాప్రా సర్కిల్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు సీతారామరెడ్డి, బృందం ను భారతీయ జనతా పార్టీలో చేరాలని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆహ్వానించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందు ఏనుగు సీతారామరెడ్డి ఆయన సతీమణి మంజుల రెడ్డితో కలిసి పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఈటెల రాజేందర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, బిజెపి సీనియర్ నాయకుడు మర్రి మోహన్ రెడ్డి తో కలిసి గురువారం కాప్రా సర్కిల్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని సీతారాం రెడ్డి ఇంటికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు కాశీవజ్జుల విద్యాసాగర్ చారి ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈటెల భారతీయ జనతా పార్టీలో చేరాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కె.రమేష్ యాదవ్, నరసింహులు, జనార్ధన్, మల్లేష్, నాగపురి రాజు , నాయకులు తెలు నాగరాజు, సందీప్, సోమేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్టీల్ మంచినీటి ట్యాంకర్‌ను ప్రారంభించిన అధికారులు



రాజేంద్రనగర్, మార్చి 14 (జనం సాక్షి) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ లో నూతన మంచినీటి స్టీల్ ట్యాంకర్ ను ప్రారంభించిన హెచ్ఎండబ్ల్యూఎస్ జి.ఎం చంద్రశేఖర్. ఈ సందర్భంగా అధికారులు నీటి సరఫరా బిల్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజనర్సింహ, స్థానిక టిఆర్ఎస్ నాయకులు మజ్జిగ నరేష్ యాదవ్, సాయి మాలిక్ పాల్గొన్నారు.

## మహనీయులకు నివాళులు



కాప్రా, మార్చి 14 (జనంసాక్షి) తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యం లో గురువారం కాప్రా సర్కిల్ కమలానగర్ సిపిఎం కార్యాల యంలో ప్రముఖ శాస్త్రవేత్తలు స్టీఫెన్ హాకింగ్, కార్ల్ మార్క్స్ ల వర్ధంతి అదేవిధంగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్స్టీన్ జయంతి నీ పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి గ్రూప్ సభ్యుడు గొడుగు యాదగిరిరావు అధ్యక్షతన మహనీయులకు నివాళులర్పించారు. జయరాజు, కేకే ప్రసాద్ బాబు, కోమటి రవి, ప్రముఖ స్టేజి నటుడు బొమ్మగాని రుక్మయ్య, ప్రముఖ విద్యావేత్త శివప్రసాద్, శ్రీమన్నారాయణ, శారద లు ప్రసంగించారు. అధ్యక్షులు యాదగిరిరావు మాట్లాడుతూ.. ముగ్గురు సామాజిక, భౌతిక శాస్త్రవేత్తలు నవ సమాజ పురోభివృద్ధికి వారి పాత్ర చాలా కీలకమని అన్నారు. వారిని స్ఫూర్తి గ్రూపు నిరంతరం అధ్యయనం చేసి సమాజహితంగా పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి బి చారి, లక్ష్మయ్య, రాజేశ్వరరావు, పార్థసారథి, వెంకటేశ్వరరావు, ఎన్ శ్రీనివాస్, శోభ పాల్గొన్నారు.

# నియమ నిష్టలతో హనుమాన్‌జీని ప్రార్థించాలి

### హనుమాన్ దీక్ష సమితి సభ్యులు వినోద్ కుమార్



తాండూరు మార్చి 14(జనంసాక్షి) పట్టణంలో హనుమాన్ దీక్ష సమితి ఆధ్వర్యంలో హనుమాన్ మండల దీక్ష ప్రారంభమైంది. హనుమాన్ దీక్షలో కన్య పాఠశాల దగ్గరలోని హనుమాన్ దేవాలయంలో పది మంది యువకులు ఆలయ అర్చకులు రవికుమార్ శర్మ జోషి ఆధ్వర్యంలో మాలధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష సమితి సభ్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ దీక్ష తీసుకోవడం తో సత్ఫలితాలు వస్తాయని, నిరంతరం హనుమంతుని నామస్మరణతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రతిరోజు సూర్యోద యం కంటే ముందే పూజ ముగించుకొని మరియు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత పూజ ప్రారంభించాలని తెలిపారు. దీక్ష తీసుకున్న స్వాములకు నియమనిష్టలను తెలిపారు. ఈ హనుమాన్ దీక్ష కార్యక్రమంలో దీక్ష సమితి లీగల్ అడ్వైజర్ గుండప్ప అడ్వకేట్, అశోక్ గురుస్వామి ,నరేష్ గురు స్వామి, విజయ్ గురుస్వామి, శ్రీధర్ , అమ్రేష్, మరియు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.. ఏప్రిల్ 2న అర్ధమండల దీక్ష... ప్రారంభమవుతుందని దీక్ష సమితి సభ్యులు పేర్కొన్నారు.అర్ధమండలం దీక్ష స్వీకరించే యువకులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కింది నెంబర్ కు 8978967484 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

### తెలంగాణ దంతోజు శ్రీనివాసాచారి

### విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, అందచేసిన దంతోజు



మహేశ్వరం,మార్చి14 (జనం సాక్షి) ఈ నెల 18వ తేదీ నుండి జరిగే చివరి పరీక్షలకు బాగా చదివి 100%శాతం ఫలితాలను సాధించాలని దంతోజు శ్రీనివాస చారిఅన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలం రాచులూరు గ్రామంలో జడ్పీ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున తెలంగాణ దంతోజు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు, జామెట్రి బాక్స్ లు అందజేశారు. అనంతరం తన సొంత నిధులతో కొనుగోలు చేసిన పరీక్షలకు కావల్సిన మెటీరియల్ విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా దంతోజు శ్రీనివాసాచారి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు రానున్న పరీక్షా సమయం లో చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఇంకా ఎన్నో విజయాలు అధిరోహించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వందనము రాజు, దంతోజు నరసింహ చారి, ఎట్టవేణి కుమార్, తోట అభిలాష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ను కలిసిన నర్మద కిష్టప్ప

కొడంగల్ మార్చి14(జనం సాక్షి):బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ ను హైదరాబాద్ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీఎస్పీ కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి కుర్వ నర్మద కిష్టప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి మరింత భలోపేతం చేయాలనీ,అదేవిధంగా ప్రజా సమస్యలపై పోరాడాలని అందుకు నా సంపూర్ణమైన అండ దండలు, ఆశీస్సులు వుంటాయని తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్స్ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



వికారాబాద్ రూరల్ మార్చి 14 జనం సాక్షి : కాంగ్రెస్ ప్రభుత్వం దళిత గిరిజన బహుజనుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బి సి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామ్ చందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళ వారం జరిగిన తెలంగాణ కేబినెట్ మంత్రివర్గ సమావేశంలో బీసీ ఎస్టీ ఎస్సి బిడ్డల కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటుకు ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, సహచర మంత్రివర్గానికి, తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వానికి యావత్ ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గం తరపున నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కొడంగల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు



కొడంగల్ మార్చి14(జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ హైదరాబాద్ లో తన నివాసంలో కొడంగల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలవుల బొక్కె అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో కొడంగల్ పట్టణ ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి అరాట్ రమేష్,రేవంత్ మిత్రమండలి కొడంగల్ ఇంచార్జ్ కమ్మరి సాయిలు,కాంగ్రెస్ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ శశాంక



ఇబ్రహీంపట్నం, మార్చి 14 (జనం సాక్షి): పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత 239 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లతో, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 18వ తేది నుండి ప్రారంభమయ్యే పదవతరగతి పరీక్షలను సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించాలని, మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, హాల్ టికెట్ లను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడపాలని తెలిపారు. పరీక్షకేంద్రంలో మొబైల్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఆశా వర్కర్ ను, అవసరమైన మందులు ప్రతి పరీక్ష కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. ఇన్విజిలేటర్లు పరీక్ష సమయానికి ముందే రావాలని చివరిదాకా ఉండాలని అన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ లు పటిష్టంగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, చీఫ్ సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

## సమాజంలో కొని తినలేని పరిస్థితి ఉందన్న ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పైముదా



**చేవెళ్ల మార్చి 14 (జనంసాక్షి)** భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవంను చేవెళ్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పైమూదా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ ఫేస్ టు లో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైమూదా హాజరై ఎన్ఎఫ్ఐడబ్ల్యు జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...సమాజంలో మహిళలు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు వ్యక్తిగత స్వేచ్ఛ ఉందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న మహిళ రక్షణ చట్టాలు ఉన్న సమాజంలో మహిళలకు గౌరవం లేదన్నారు. లైంగిక వేధింపులు వరకట్న చావులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు చైతన్యమై సమాజంలో ఎదుర్కొనే సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆడ పిల్లలు ఉన్నతమైన చదువులు చదువాలన్నారు. రాజ్యాంగం ప్రకారం 33శాంతం రిజర్వేషన్లు ప్రభుత్వాలు అమలు చేయలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. దేశంలో నేటికీ 50 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతుంద్రన్నారు. ప్రభుత్వాలు పౌష్టిక ఆహారం తినమని చెబుతున్న ప్రభుత్వాలు మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతుందన్నారు. దినదినం ధరలు పెరుగుదల కారణంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందని మధ్యతరగతి ప్రజలు కొని తినలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు లలిత, అనురాధ, యాదమ్మ జయమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బి సుభాన్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్, బికేయంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, షాబాద్ మండల కార్యదర్శి ఎన్ జంగయ్య, యాదగిరి, వెంకటమ్మ, సుగుణమ్మ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కొడంగల్ మార్చి 14 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం రుద్రారం గ్రామములోఆదర్శ విద్యాలయంలో స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వివరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నర్సిములు, శేఖర్, మారుతి, భాను ప్రసాద్, వైష్ణవి, రాధిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అతివేగంతో బైక్‌ను ఢీ కొట్టిన కారు ఒకరు మృతి



**చేవెళ్ల,మార్చి 14 (జనంసాక్షి)** నిర్లక్ష్యంతో కారు నడిపి వ్యక్తి మృతికి కారణ మైన ఘటన చేవెళ్ల మండల పరిధిలోని పామెన- అల్లవాడ ప్రధాన రోడ్డులో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన భార్యాభర్తలు మల్లయ్య, నవనీత గురువారం పని నిమిత్తం చేవెళ్లకు ద్విచక్రవాహనంపై వస్తుండగా పామెన-అల్లవాడ ప్రధాన రహదారి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ (టీఎస్06ఈఎఫ్4086) కారు అతివేగంతో వచ్చి వారిని ఢీ కొట్టింది. దీంతో నవనీతకు తీవ్ర గాయాలు కావడంతో చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న క్రమంగా మార్గం మధ్యలో మృతి చెందింది. భర్త మల్లయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. అతివేగం.. నిర్లక్ష్యంగా కారు నడపడంతోనే ప్రమాదం చోటుచేసుకున్నదని పోలీసులు నిర్ధారించారు. కారులో ప్రయాణిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బ్రహ్మం తెలిపారు.

## ఆర్కే నగర్ లో విఆర్ ఫర్ యు ఆధ్వర్యంలో చలివేంద్రం




**రాజేంద్రనగర్, మార్చి 13 (జనం సాక్షి)** ప్రజల దాహార్తిని తీర్చడంలో వి ఆర్ ఫర్ యు స్వచ్ఛంద సంస్థ సమాజం లో ఎనలేని సేవలు చేస్తుందని ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆర్కే నగర్ లో చలివేంద్రాన్ని వి ఆర్ ఫర్ యు సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం ముగిసే వరకు ఈ చలివేంద్రంలో తమ సొంత ఖర్చులతో మినరల్ వాటర్ ని అందిస్తానని హామీ ఇవ్వడంతో బి ఆర్ ఫర్ యు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అండే లక్ష్మణ్, కోశాధికారి దిలీప్ కక్కడ్, ట్రస్ట్ సభ్యులు బీఆర్ఎస్ నాయకుడు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వం కొరడా

### మైహోమ్, కీర్తి సిమెంట్స్ కు నోటీసులు జారీ

**హైదరాబాద్,మార్చి14(ఆర్ఎన్ఎ):** భూదాన్ భూముల్లో అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం కొరడా ఝులిపించింది. భూదాన్ భూములు ఆక్రమించిన వారికి కాంగ్రెస్ సర్కార్ షాక్ ఇచ్చింది. మైహోమ్ సహా మరో నలుగురికి నోటీసులు జారీ చేసింది. ఆక్రమిత 150 ఎకరాల భూదాన్ భూములు ఖాళీ చేయాలంటూ.. భూదాన్ చట్టం సెక్షన్ 24 ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. ఈ భూముల్లో పదేళ్లుగా మైహోమ్ సంస్థ భారీ నిర్మాణాలు చేపట్టింది. భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. హుజూర్ నగర్ మెళ్ల చెరువు గ్రామ పంచాయితీ పరిధిలో భూదాన్ భూమి ఆక్రమించుకుని సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. 113 ఎకరాలు మై హోమ్, 18 ఎకరాలు కీర్తి సిమెంట్స్, 21.5 ఎకరాలు కీర్తి సిమెంట్ ఎండి పేరుతో పాటు.. మరో ఇద్దరు రైతుల పేరుమీద 3 ఎకరాలు ఆక్రమణకు గురైందని నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈనెల 16న కు హాజరు కావాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సర్వే నెంబర్ 1057లోని 160 ఎకరాల్లో.. 150 ఎకరాల భూదాన్ భూములు ఆక్రమణ గురైనట్లు ప్రభుత్వం గుర్తించింది. అక్రమంగా భూకబ్జా చేసి నిర్మించిన సిమెంట్ పరిశ్రమలకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు పంపారు. భూదాన్ ఉద్యమంలో సేకరించిన భూములను అక్రమంగా కబ్జా చేసినట్లు గుర్తించారు. మై హోమ్ సిమెంట్ పరిశ్రమకు నోటీసులు జారీ చేశారు. అక్రమంగా ఆక్రమించిన 150 ఎకరాల భూదాన్ భూములను ఖాళీ చేయాలని షోకాజ్ నోటీసులు పంపారు. మైహోమ్ సహా మరో నలుగురికి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు జారీ చేశారు.

## రెవల్యూషనరి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా భీమరాజు



**కొడంగల్ మార్చి14(జనం సాక్షి):** రెవల్యూషనరి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి అర్.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా భీమరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సురేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఎన్నికైన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భీమరాజు మాట్లాడుతూ 2012 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరిగిన ఉద్యమాలలో వేలమంది విద్యార్థుల సమీకరించి పోరాటం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్ ఎస్ యు విద్యార్థి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను చైతన్యపరిచి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి పోరాడుతామని తెలిపారు. యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం జరిగే పోరాటాలకు తోడుగా ఉంటుందని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులుగా తన ఎన్నిక సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## గుర్తింపు లేకుండా నడుస్తున్న వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి




**చేవెళ్ల,మార్చి 14 (జనంసాక్షి) :** చేవెళ్ల మండల పరిధిలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు లేకుండా నడుస్తున్న మండల ఎంఈఓ ఏం చేస్తున్నారని చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్ ప్రశ్నించారు. వెంటనే మండల ఎంఈఓ అక్బర్ పై సస్పెన్షన్ వేటు వేయాలని కోరారు. అలాగే వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం అడ్మిషన్లకు కక్కుర్తి పడి పేరెంట్స్ కు అనేక మాయ మాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకున్నారని వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అడ్మిషన్ కు ముందు చెప్పినటువంటి మూడు కిలోమీటర్ల పరిధి వరకు బస్సు ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ స్పెషల్ క్లాసులు ఇతర కల్చరల్ ఆక్టివిటీస్ ఇలాంటివి కూడా ప్రస్తుతం లేవని అన్నారు. అడ్మిషన్లకు ముందు అనేక మాయ మాటలు చెప్పి పేరెంట్స్ ను మోసం చేసినందుకు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక ఎంఈఓ వెంటనే స్పందించి పాఠశాలలను తనిఖీ చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్ శ్రీనివాస్ అన్నారు.

### గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా

## చర్యలు తీసుకోవాలి : ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**శంకర్పల్లి మార్చి 14( జనంసాక్షి )** శంకర్పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటి పన్ను, వృత్తి పన్ను త్వరితగతిన వసూలు చేయాలని శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. శంకరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను ఆదేశించారు. ఏ గ్రామంలో అయినా మంచినీటి సమస్య వస్తే వెంటనే ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరం పూర్తవుతున్న సందర్భంలో ఆయా గ్రామాలలో ఇంటి పన్ను వృత్తి పన్ను బకాయి లేకుండా వసూలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో కూడా ఉపాధి హామీ పథకం పనులు పెండింగ్లో ఉంచకుండా వెంట వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏవో రాజు

### పంటల దిగుబడికి తగు సలహాలు సూచనలు



**తలకొండపల్లి మార్చి14(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం తిమ్మాపూర్ రెవెన్యూ పరిధిలోని మాదాయ పల్లి గ్రామంలో మొక్కజొన్న వరి పంటలను క్షేత్రస్థాయిలో గురువారం మండల వ్యవసాయ అధికారి రాజు రైతులతో కలిసి పరిశీలించారు. పంటలపై అధిక దిగుబడులు పొందడానికి రైతులకు తగు సలహాలు సూచనలు చేశారు.మొక్కజొన్నలో ముఖ్యంగా కత్తెర పురుగు గమనించారు.వీటి నివారణకు హిమామిక్తిన్ బెంజోయేట్ ఎకరాకు 100 గ్రాములు,డెల్టామేత్రిన్ డెల్టా మెట్రిన్ ఎకరాకు100 ఎమ్ఎల్ చొప్పున పిచికారి చేయాలి అని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 15 లక్షల వ్యయంతో స్మశాన వాటికలో అభివృద్ధి



**కీసర, మార్చి 14 (జనంసాక్షి) :** నాగారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతులు సదుపాయాలతో ప్రాధాన్యత ఇస్తూ,అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో హిందు శ్మశాన వాటికలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు సరిత చింతల అలియాస్ సాజిదా బేగం రమేష్, ఎలిజాల నగేష్, గోక కళావతి యాదగిరి, కో-ఆప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఆర్ఎస్‌లో సైన్స్ ఫెయిర్



**మేడిపల్లి (జనంసాక్షి) :** బీఎంఆర్ఎస్ గ్రామర్ స్కూల్ క్రాంతి కాలనీ బ్రాంచ్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన రొటేషన్స్ ఆఫ్ సోలార్ సిస్టమ్, మిస్సైల్, రోబోట్, ఆటోమేటిక్ ఫైర్ అలారం, వివిధ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఉప్పల్ మండల ప్రెసిడెంట్ దన్‌సాగర్, కరస్పాండెన్స్ శ్యామ్, ఎస్కె మదర్, అలితాఫ్, నితేంద్ర మిశ్రా, బిఎంఆర్ఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ బి మల్లారెడ్డి, కరస్పాండెంట్ బి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

### కీసర సిఐ వెంకటయ్య




**కీసర, మార్చి 14 (జనంసాక్షి) :** ప్రజలు ప్రశాంత వాతావరణంలో, మతసామ రస్యంతో పండుగలు జరుపుకోవాలని కీసర సీఐ వెంకటయ్య అన్నారు. గురువారం కీసర పోలీస్ స్టేషన్ లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ వెంకటయ్య మాట్లాడుతూ.. రంజాన్ మాసం మొదలు అవడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, మత పెద్దలు సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, ఒకరి మతాన్ని ఇంకొకరు గౌరవించుకోవాలని కోరారు. చట్టాన్ని గౌరవిస్తూ, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, పోలీసులకు సహకరిస్తూ పండుగలు జరుపుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ఎవ్వరూ నమ్మవద్దన్నారు. ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో, శాంతియుతంగా భక్తి భావంతో పండుగల జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మత పెద్దలు వారి అభిప్రాయాలు తెలిపారు. కీసర మండలానికి చెందిన పలు రాజకీయ నేతలు పాల్గొని తమ సందేశాన్ని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రాజశేఖర్, వెంకటేష్, మధు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు : జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (జనంసాక్షి):** పది పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రగాంగం పూర్తి ఏర్పాట్లు చేశామని మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ.విజయ కుమారి తెలిపారు. ఈ ఏడాది 231 కేంద్రాల్లో 46,834 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. ఈనెల 18 తేది నుండి పది పరీక్షలు మొదలౌతాయని అన్నారు. ఇప్పటికే పరీక్ష పత్రాల డిస్ట్రిబ్యూషన్ పూర్తి చేసి, పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం.231 కేంద్రాలలో 46,834 విద్యార్థులు పరీక్షలు రాయమన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ అమూలు లో ఉంటుందన్నారు. పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సామాన్య శాస్త్రము ( భౌతిక శాస్త్రం) ( జీవశాస్త్రం) సాంఘీక శాస్త్రం, ఒకేషనల్ కోర్స్ పేపర్ 1, 2 సబ్జెక్టులు వరుసగా పరీక్షలు జరుగుతాయి. పది పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,310 సిబ్బంది విధులు నిర్వహించ నున్నారు. ఇందులో 231 పరీక్షకేంద్రాలకుగానూ, కేంద్రానికి 10 మంది చొప్పున ఇన్విజిలేటర్లు, మొత్తం కలిపి 2, 310 పని చేయనున్నారు. అలాగే, 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్, ఒక చీఫ్ సూపర్ ఇంటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, 54 మంది పోలీస్ స్టేషన్ కస్టోడియన్స్, రూట్ ఆఫీసర్స్ 8 మంది ఈ పరీక్షల విధులు నిర్వహించనున్నారు..జిల్లాలో పదోతరగతి పరీక్షల నిర్వాణకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి తెలిపారు. అందులో భాగంగా, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు త్రాగు నీరు, బెంచేస్, టాయిలెట్లు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా జిల్లా వైద్య అధికారికి ప్రత్యేక ఉత్తరాలు ఇచ్చామని తెలిపారు ప్రధానంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారన్నారు.

**విద్యార్థులకు విద్యాశాఖ అధికారిణి సూచన..**

విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని డీఈఓ సూచించారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఒకరోజు ముందే కేంద్రాలను తనిఖీ చేసుకోవాలని సూచించారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాలు ఎవరిది వరకు అనుమతి ఉంటుందని, ఆ తర్వాత వస్తే అనుమతి ఉండదని తెలిపారు. సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాలకు అనుమతించబడదని తెలిపారు.

## మల్లారెడ్డికి మల్లారపు షాక్..?

**తరచూ ప్రోటోకాల్ విస్మరించడంతో అసహనం**

**అనుచరులతో కలిసి త్వరలో కాంగ్రెస్‌లో చేరిక..!**



**కీసర, మార్చి 14 (జనంసాక్షి) :** మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి చేష్టలతో విసిగిపోయిన మరో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీని వీడునున్నారా? ప్రోటోకాల్ పాటించకపోవడం, ప్రాధాన్యత ఇవ్వకపోవడం, నిధుల మంజూరు చేయకపోవడం, అభివృద్ధి పనులు చేయకపోవడం.. వెరసి తీవ్ర అవమానంగా భావిస్తున్న మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు భారీ ఎత్తున అనుచర గణంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి చర్చలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం.

కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ బీఆర్ఎస్ పార్టీని వీడనున్నారు. ప్రస్తుతం కీసర మండలంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తీరుపై బీఆర్ఎస్ నేతల్లో అయోమయానికి గురౌతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో బీఆర్ఎస్ శ్రేణులు, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గతం సర్కారు హయాంలో మండల పరిషత్ నిధులు రాక అభివృద్ధి పనులు చేయలేకపోతున్నానని పలుమార్లు ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చిన మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ తీరా పార్టీని వీడనున్నట్టు తెలిసింది.

## అభివృద్ధి దిశలో భారత్ పయనం

**చేవెళ్ళ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి**



**హైదరాబాద్, మార్చి 14 (జనంసాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందని చేవెళ్ళ భారతీయ జనతా పార్టీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చరిత్రను చూస్తే గొప్ప దేశాల నిర్మాణం పురోగమనం, శ్రేయస్సు వైపు నడిపించే పునాది స్తంభాలపైనే ఆధారపడి ఉంటుందన్నారు. భారతదేశం, బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీల దూరదృష్టితో కూడిన నాయకత్వం ఈ పరివర్తన ప్రయాణానికి నిదర్శనమన్నారు. భవిష్యత్తు అభివృద్ధి మార్గంలో స్థిరంగా ఉందన్నారు. 21వ శతాబ్దపు తొలి దశాబ్దాలలో ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, విద్య, ఆవిష్కరణలు, ప్రపంచంలో బహుముఖ సంబంధాలకు మూలస్తంభాలు అన్నారు. 2047 నాటికి కొత్త భారత్‌ను సృష్టించే దిశగా మనల్ని ముందుకు నడిపిస్తుందని తెలిపారు. బలమైన వృద్ధి, పెట్టుబడులను ఆకర్షించడం, వ్యాపారాలు వృద్ధి చెందే వాతావరణాన్ని పెంపొందించడంపై దృష్టి సారించిన ఆర్థిక వ్యూహం భారతదేశానికి ఉందన్నారు. మన దేశం కేవలం ఆర్థిక విప్లవానికి సాక్ష్యంగా ఉండటమే కాకుండా సామాజిక అభివృద్ధికి ఊయలగా మారుతోందన్నారు. ఇక్కడ ప్రతి పౌరుడు సాధికారత పొందుతున్నారన్నారు. విద్య, ఆవిష్కరణలు, పురోగతి తాలుకా జంట ఇంజిన్లు అన్నారు. బాగా చదువుకున్న తరాన్ని సిద్ధం చేయడానికి విప్లవాత్మకంగా అడుగులు పడుతున్నాయన్నారు. ఇది మార్గనిర్దేశం చేసే ఆవిష్కరణలకు నాంది అన్నారు.

## కేఎల్ డీమ్డ్ టు బి వర్సిటీకి మరో అవార్డు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇటీవల జరిగిన 12వ గ్రీన్ ఎనర్జీ సమ్మిట్, 4వ గ్రీన్ ఉర్జా, ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డ్స్‌లో అకాడెమియా ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించబడటం తో పాటుగా మరియు స్కిల్ డైవర్సిటీ మరియు ఔట్‌రీచ్ విభాగంలో "విజేత అవార్డు"ను కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ అందుకుంది. ఈ ఘనత గత విజయాలను గుర్తించడమే కాకుండా భవిష్యత్ ప్రయత్నాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇంధన పొదుపు , పునరుత్పాదక శక్తి మరియు సంబంధిత రంగాలను అభివృద్ధి చేయడంలో చేసిన కృషికి అందించబడిన ఈ ముఖ్యమైన గుర్తింపు , పునరుత్పాదక ఇంధన పరిష్కారాల వైపు ప్రపంచ మార్పుపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపుతోంది. అవార్డు ప్రదానోత్సవం న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మకమైన ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగింది. ఈ ఘనతపై కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారధి వర్మ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మా సంస్థ యొక్క అంకితభావాన్ని గౌరవించడమే కాకుండా స్థిరమైన విద్య మరియు ఆవిష్కరణల రంగంలో అగ్రగామిగా మా స్థానాన్ని పునరుద్ఘాటిస్తుందన్నారు.